## నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 20 : కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నామని , అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జోనల్ అధికారులు తెలిపారు. నేడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజావాణి కొనసాగుతుందని.. జోనల్ కమిషనర్, పలువురు అధికారులు ఫిర్యాదుల స్వీకరిస్తారని తెలిపారు. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కొనసాగుతుందని డీసీలు గంగాధర్ వంశీకృష్ణ తెలిపారు.

## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 20 : కూకట్‌పల్లి ( కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు ( కేజీ – రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 38, బజ్జి మిర్చి 23, కాకరకాయ 32, బీరకాయ 35, క్యాబేజి10, ఫ్రెంచ్ బీన్స్ 65, క్యారెట్ 18, కాలీఫ్లవర్ 18, దొండ 18, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 18, క్యాప్సికం 40, ఆలుగడ్డ 25, కీరా 15, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కందగడ్డ 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 17, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 32, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 160, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

# బీఆర్ఎస్ ప్రస్థానం..అభివృద్ధిని చాటుదాం



రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి,మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పార్టీ శ్రేణులు

మియాపూర్ : బీఆర్ఎస్ 25 ఏండ్ల ప్రస్థానంతో పాటు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పదేండ్ల పాటు నిర్విఘ్నంగా సాగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పిలుపునిచ్చారు. ఉద్యమ పంథాతో ఏర్పడ్డ పార్టీ 25 ఏండ్లు పూర్తి చేసుకోవడమే కాక స్వరాష్ట్ర లక్ష్యాన్ని సాధించిందని ఈ సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు దండులా కదలి రావాలని కోరారు. 27 న వరంగల్‌లో జరగనున్న బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభ విజయవంతంపై డివిజన్ బీఆర్ఎస్ నాయకులు సమావేశం కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా ఆవిర్భవించిన బీఆర్ఎస్ కేసీఆర్ నేతృత్వంలో ముందుకు సాగి లక్ష్యాన్ని సాధించిందని పేర్కొన్నారు. తొలి సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ విశేష ప్రగతిని సాధించిందని, ప్రజలకు మరోమారు వివరించాలని కార్పొరేటర్ రోజా దేవి కోరారు కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, గిరిబాబు, ఆంజనేయులు, బాబు, సతీశ్, బొబ్బిలి రమణారెడ్డి, మధు,ప్రవీణ్, రవీందర్, జై, రాజు, యాకూబ్, వెంకన్న, యశ్వంత్,ప్రభాకర్, జగదీశ్,అంజి,బాబు రావు, సాయి, రవి, రమేశ్, నరేశ్, వాసు, కృష్ణ, సత్యనారాయణ, కొండల్ రావు, సోమయ్య, బాబు, ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, రమేశ్, కుమార్,రామచందర్, రాధిక, రాధ, మాధవి రెడ్డి, అవనీత, శైలజ పాల్గొన్నారు.

## సభను దిగ్విజయం చేద్దాం..

ఈనెల 27న వరంగల్లో నిర్వహించనున్న రజతోత్సవ సభను దిగ్విజయం చేయాలని మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోపరాజు శ్రీనివాసరావు కోరారు. నడిగడ్డతండాలో రజతోత్సవ సభకు సంబంధించిన పోస్టర్లను పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ 25 ఏండ్లలో విజయాలను కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ నమోదు చేసుకుందని, రాబోయే రోజుల్లో అధికారం చేపట్టి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడం తథ్యమన్నారు. ప్రతి గడప నుంచి సభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో రమేశ్, కోటేశ్వరరావు, ముజీబ్, సాజీద్, గోపాల్, తిరుపతి ,రవి, మహేశ్ యాదవ్, సంపత్, శ్రీను, రమేశ్ యాదవ్ పాల్గొన్నారు

## సభకు దండుగా తరలిరండి

బాలానగర్ : ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు దండుగా తరలిరావాలని ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఓల్డ్ బోయిన్‌పల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో సమావేశానికి ఆయన హాజరయ్యారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ తెలంగాణ ప్రజల ఇంటి పండుగ అన్నారు. కాలనీలు, బస్తీల్లో పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండబెట్టడానికి సభ వేదిక కానుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కండ్లకు కట్టినట్టు ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే పార్టీ శ్రేణులు అభిమానులు సభకు దండగ రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు కర్రే జంగయ్య, నియోజకవర్గం మైనార్టీ నాయకులు సయ్యద్ ఎజాజ్, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, ప్రధాన కార్యదర్శి మేకల హరినాథ్, రాజుగౌడ్ బాలరాజ్, ఖదీర్, పిట్ల రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.



సభకు తరలి రావాలని సమావేశం ఏర్పాటు చేసిన కార్పొరేటర్ నరసింహ యాదవ్



బీఆర్ఎస్ రజతోత్సవ వాల్‌పోస్టర్లు అంటిస్తున్న కార్పొరేటర్ నరసింహ యాదవ్



మియాపూర్ డివిజన్ నడిగడ్డతండాలో రజతోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



## గులాబీ సభకు తరలిరండి..

ఈ నెల 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు తరలిరావాలని ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీశ్ రావు కోరారు. డివిజన్‌లో పార్టీ శ్రేణులతో కలిసి రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సావిత్రి, రెహానా, గణిత ,కవిత, లక్ష్మి, లలిత, జ్యోతి, మంజుల,ధనలక్ష్మి, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## ఆలయ తృతీయ వార్షికోత్సవంలో..



దుండిగల్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, నిజాంపేట్ శ్రీనివాస నగర్ శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ భూనీలా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం తృతీయ వార్షికోత్సవంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదివారం పాల్గొన్నారు. స్వామి వారికి పూజలు చేశారు. నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ, రాఘవేంద్రరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



మియాపూర్ : వివేకానంద డివిజన్, చైతన్య నగర్‌లో నాగదేవత ఆలయ 9వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు దంపతులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, నాగదేవత ఆలయ కమిటీ సభ్యులు నరసయ్య, బాలరాజు, నరసింహస్వామి, మాచ సత్యనారాయణ, యా దగిరి, కృష్ణంరాజు, హెచ్.సత్యనారాయణ, అనిల్ కుమార్, మల్లేశ్, బాలకృష్ణ, శ్రావణ్ కుమార్, నవీన్ చారి, రమేశ్, జి అనిల్, శ్యామ్, శ్రీను, సాయి, కౌశిక్, అరుణ్ పాల్గొన్నారు

# వైద్యసేవలు అభినందనీయం



జగద్గిరిగుట్ట : పేదలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు నాయకులు అన్నారు. జగద్గిరిగుట్ట శిరిడి హిల్స్‌లో శంకర్ నాయక్ జ్ఞాపకార్థం ఆయన కుమార్తె డాక్టర్ దివ్యరేఖ ఆదివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వివిధ విభాగాల నిపుణులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు జైహింద్, మహేందర్, నర్సింగ్, శేషారెడ్డి, శోభా నాయక్, సౌమ్య, విటల్, అనిల్, ప్రభాకర్, మల్లేశ్, శివకుమార్ పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్ : చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చబొల్లారంలో సురేశ్ సేవాస మితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో రమేశ్, ప్రశాంతిరెడ్డి, పవన్, సురేశ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఆంత్రప్రెన్యూర్ షిప్ ఫెస్ట్



దుండిగల్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతినగర్‌లోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (వీఎన్ఆర్ వీజేఐఈటీ) కళాశాలలో ఏక్ పిచ్చో 7.0 హెచ్ పేరిట రెండురోజుల పాటు నిర్వహించనున్న ఆంత్రప్రెన్యూర్ షిప్ ఫెస్ట్ ఆదివారం ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి జర్మనీలోని జర్మనీ వర్సిటీ ఫర్ అడ్వాన్స్ స్టడీస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజ్ వంగపండు ముఖ్యఅతిథిగా హాజరుకాగా, స్విట్జర్లాండ్‌లోని ది ఫ్యాక్టర్– వై వ్యవస్థాపకుడు ఫిలిప్ అస్మస్ గౌరవ అతిథులుగా అంతర్జాల వేదికగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థులు అంకుర సంస్థల ఏర్పాటుతో పాటు వాణిజ్యం, ఆర్థిక విలువలపై దృష్టి సారించాలన్నారు. విజ్ఞాన జ్యోతి సంస్థ అధ్యక్షుడు దగ్గుబాటి సురేశ్ మాట్లాడుతూ.. నవ కల్పనలపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమ చుట్టూ ఉన్న సమస్యలను పరిష్కరించడానికి సాంకేతికత సహాయంతో కొత్త మార్గాలను వెతికి విజయం సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి ప్రధాన కార్యదర్శి కోడె దుర్గాప్రసాద్, విజయ హబ్ మేనేజర్ డా. చక్రవర్తుల కిరణ్ ,కృష్ణ ప్రసాద్, కాశాల సంచాలకులు ప్రొఫెసర్ డా. బి చెన్నకేశవరావు, వీజేఐఎం కళాశాల సంచాలకులు డా. భూషణ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.




జీడిమెట్ల : కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని సూరారం కాలనీలో క్రైస్తవ సోదరులు ఆదివారం చేపట్టిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ జి. సురేశ్‌రెడ్డి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. పాస్టర్లు, క్రైస్తవులు చేపట్టిన ర్యాలీ నారాయణ హృదయాలయ హాస్పిటల్ నుంచి ఐడీపీఎల్ చౌరస్తా సాగింది.

## చలివేంద్రం, మజ్జిగ కేంద్రం ఏర్పాటు



జగద్గిరిగుట్ట : చలివేంద్రం,మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జగద్గిరిగుట్ట సీఐ నరసింహ అన్నారు. జగద్గిరిగుట్ట లాస్ట్ బస్‌స్టాప్‌లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ఎస్సై రాజేశ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలోఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పార్సి ప్రకాశ్ గుప్త, ఫ్రెండ్స్ యూత్ ప్రతినిధులు, నాయకులు భాస్కర్ రెడ్డి, గిరిబాబు, రమేశ్ గుప్త, హరినాథ్, తేరాల శ్రీనివాస్ , ప్రవీణ్ గుప్త, శ్రీరామరాజు,శ్రీనివాస్ గౌడ్, శేషారెడ్డి,బొగ్గుల సురేశ్, ద్రోణాచారి, జగన్మోహన్, నరేందర్ రాజు, నరేశ్ రెడ్డి, శంకర్ గుప్త, ఉపేందర్ గుప్త, సంగమేశ్ , రాము,దుర్గ పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా హఫీజ్‌పేట్‌లో ర్యాలీ

కొండాపూర్ : వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ఆదివారం శేరిలింగంపల్లిలో ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. మార్తాండ నగర్, న్యూ హఫీజ్‌పేట్ ప్రధాన రహదారిపై 5 వేల మంది ముస్లింలు ర్యాలీలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా అవలంభించిన తీరును ఎండగడుతూ నినాదాలు చేశారు. కేంద్రంలోని ఎన్టీఏ ప్రభుత్వం కుల, మతాల పేరిట రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య చిచ్చుపెడుతుందని, ముస్లింలకు అన్యాయం చేసేలా వక్ఫ్ బోర్డును మార్చేస్తుందన్నారు. వక్ఫ్ బోర్డు ఎక్కడ ఎలాంటి అవకతవకలకు పాల్పడ లేదని, సోషల్ మీడియాల్లో తప్పుడు ప్రచారాలు చేస్తూ, ప్రజల్లో లేనిపోని అపోహలను సృష్టిస్తుందన్నారు. చట్టం యథావిధిగా ఉంచేలా చర్యలు తీసుకునే వరకు ఆందోళనలు కొనసాగిస్తామన్నారు.




ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు



దుండిగల్ : సూరారంలోని ఐరిస్ ఫ్లోరెట్స్ వరల్డ్ స్కూల్‌లో స్పోర్ట్స్ ఈవెంట్ నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు జట్లుగా ఏర్పడి ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్, త్రోబాల్ పోటీలను నిర్వహించారు. విద్య, క్రీడల సమన్వయంతో సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందనే దృక్పథంతో కార్యక్రమం చేపట్టినట్లు యాజమాన్యం పేర్కొంది.విద్యాసంస్థల చైర్మన్ శిరీశ్ తుర్లపాటి, డైరెక్టర్ రాధిక తుర్లపాటి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తులసీ కుమారి నందా, హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి



పోచారం : బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి జరిగిందని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పోచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుకాఎల్లమ్మ, పోచమ్మ ఆలయంలో ఆదివారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి పోచారం చేరుకున్న హరీశ్‌రావుకు ఆలయ పూజారులు,గ్రామ ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. పోచారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బద్దం జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో రేణుకాఎల్లమ్మ, పోచ మ్మ దేవతామూర్తుల భారీ విగ్రహలను ప్రతిష్ఠించారు.

## యువతి అదృశ్యం



దుండిగల్ : ఓ యువతి అదృశ్యమైన ఘటన సూరారం పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాలు.. కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాష్‌నగర్ డివిజన్ పరిధి, సూరారం కాలనీ, గృహ సముదాయంలో మామిళ్ల సూర్యకళ, రాజ్ కుమార్‌ల కుమార్తె స మంత ఇంటర్ చదువుతోంది. వారు ప్రై వేట్ ఉద్యోగులు. శనివారం రాత్రి కుటుంబసభ్యులు భోజనం చేసిన తర్వాత అర్ధరాత్రి వరకు టీవీ చూసి పడుకున్నారు. ఉదయం సమంత కనిపించలేదు. పరిసర ప్రాంతాలు, స్నేహితులు, బంధువు ఇండ్లల్లోనూ ఆరా తీసినప్పటికీ ఆచూకీ తెలియలేదు. ఆదివారం సూర్యకళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉన్నది.

**IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE VIKARABAD DISTRICT AT: VIKARABAD**
**O.S. No: 407 OF 2021**

Between:
Smt. P.Eshwaramma ...Plaintiffs
And
Boini Venkaiah & others ...Defendants

To,
Smt. Mulinti Sudha Rani W/o. Narayana Reddy Aged about: 42 years, Occ: House hold R/o.H.No. 48-447/7, P.No. 42, Ganesh Nagar, Chintal, Qutubullapur Mandal, Medchal District.

**NOTICE**

Please take notice that the plaintiffs named above has filed the above suit for Partition & separate possession and Injunction and the said matter is posted on 28.04.2025 for your appearance.

Therefore you are hereby informed to attend and appear before the Hon'ble court on 28.04.2025 at 10.30 am either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"BY ORDER OF THE COURT"
Sd/- **M.RAMA DEVI**
**B.SRINIVAS REDDY**
Advocates
Off @ No. 9-137/2, Opp: Axis Bank National High Way, Patancheru Town & Mandal, Sanga Reddy District. **Cell: 9100942224**

**IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE VIKARABAD DISTRICT AT: VIKARABAD**
**I.A.No. 517 of 2021**
**In**
**O.S. No: 407 OF 2021**

Between:
Smt. P.Eshwaramma ...Petitioners/Plaintiffs
And
Boini Venkaiah & others ...Respondents/Defendants

To,
Smt. Mulinti Sudha Rani W/o. Narayana Reddy Aged about: 42 years, Occ: House hold R/o.H.No. 48-447/7, P.No. 42, Ganesh Nagar, Chintal, Qutubullapur Mandal, Medchal District.

**NOTICE**

Please take notice that the Petitioners/plaintiffs named above has filed the above suit for Partition & separate possession and Injunction and the said matter is posted on 28.04.2025 for your appearance.

Therefore you are hereby informed to attend and appear before the Hon'ble court on 28.04.2025 at 10.30 am either in person or through an advocate, failing which the matter will be heard and decided in your absence.

"BY ORDER OF THE COURT"
Sd/- **M.RAMA DEVI**
**B.SRINIVAS REDDY**
Advocates
Off @ No. 9-137/2, Opp: Axis Bank National High Way, Patancheru Town & Mandal, Sanga Reddy District. **Cell: 9100942224**